



# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 313 | శనివారం 21-3-2026 | పేజీలు : 4 | వెల : 5-00


# ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

- బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు



హైదరాబాద్,నవతరం

: తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి ÷రిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా

మిగతా 2లో



# రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు

మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు

ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,

ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

***బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు***

***మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు***

***ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు***

***యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు***

***మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు***

***మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు***

***ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,***

***రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు***

మిగతా 2లో

హైదరాబాద్,నవతరం

తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 3,24,234

# సిఎం రేవంత్‌ను కలిసిన కాంగ్రెస్ విప్‌లు



హైదరాబాద్,నవతరం

శాసనసభ,మండలిలో విప్‌లుగా నియిమితులైన వారు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు విప్‌లుగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. అద్దంకి దయాకర్, వేముల వీరేశం,బల్మూర్ వెంకట్ తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలో సిఎం ఛాంబర్‌లో వీరు కలిసారు.

# ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి



అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

ఏపి హైకోర్టు కీలక ఆదేశాలు

# ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం

## గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన - ప్లకార్డులతో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన



హైదరాబాద్,నవతరం

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీకి బయల్దేరి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించార

- మిగతా 2లో పేజిలో



## సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

అమరావతి,మార్చి 20):పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.ంబెనీ ఖీ|జీట: ÷నీటజా ంబబిసగ్గీ÷నీణా: శుక్రవారం దిన ఫలాలు.. ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!

దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ

వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

## పుద్దుచ్చేరిలో కుదరిని సీట్ల పంపకం

న్యూఢిల్లీ,మార్చి 20 పుదుచ్చేరిలోని ఆల్ ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీయే లో సీట్ల పంపకాలు ఖరారయ్యారు. ఆ ప్రకారం ఏఐఎన్‌ఆర్‌సీ 16 సీట్లలో పోటీ చేయనుండగా, భాగస్వామ్య పక్షమైన బీజేపీ 10 సీట్లలో పోటీ చేయనుంది. తక్కిన భాగస్వామ్య పక్షాల్లో అన్నాడీఎంకే, ఎల్‌జేకే కు చెరో రెండు సీట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి సారథ్యంలో ఎన్డీయే కూటమి ఎన్నికలకు వెళ్తోంది. ఎన్డీయే కూటమితో ఏఐఎన్‌ఆర్‌సీ పొత్తు కొనసాగించే విషయంలో కొద్దిరోజులుగా సస్పెన్స్ కొనసాగుతున్నప్పటికీ ఇందులో ఎలాంటి మార్పు లేదని, బీజేపీతో కలిసే ఎన్నికలకు వెళ్తున్నామని రంగస్వామి శుక్రవారంనాడు ప్రకటించారు. ఈసారి ఆయన రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు. తట్టంచవాడి, మంగళం నియోజకవర్గాల్లో నామినేషన్లు వేశారు. ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. 2021 పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో రంగస్వామి సారథ్యంలోని ఏఐఎన్‌ఆర్‌సీ 10 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. డీఎంకే 6, కాంగ్రెస్ 6, బీజేపీ 6 సీట్లు గెలుచుకున్నాయి. 84.8 శాతం ఓటింగ్ నమోదైంది. 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లతో మెజారిటీ సాధించింది. ఏఐఎన్‌ఆర్‌సీ 8 సీట్లు, అన్నాడీఎంకే 4 సీట్లు, డీఎంకే 2 సీట్లు దక్కించుకున్నాయి. 83.6 శాతం పోలింగ్ నమోదైంది.

## నాటో దేశాలపై ట్రంప్ అక్కసు

వాషింగ్టన్,మార్చి 20 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాటో సభ్యదేశాల వ్యవహారశైలిపై అసహనం వ్యక్తంచేశారు. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు కలిసి రావాలన్న ఆయన విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంపై ఆయన చిర్రుబుర్రలాడారు. పిరికివాళ్లంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భాన్ని గుర్తు పెట్టుకుంటాని హెచ్చరిస్తూ ట్రూత్ సోషల్‌లో ఆయన శుక్రవారం ఓ పోస్ట్ పెట్టారు.ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడి నేపథ్యంలో చమురు రవాణాకు జీవనాడి నాటి లాంటి హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ అవాంతరాలు సృష్టిస్తోంది. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. కొన్ని దేశాలు చమురు, గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను తిరిగి తెరిపించేందుకు కలిసి రావాలని డొనాల్డ్ ట్రంప్.. నాటో దేశాలకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఏ దేశమూ ముందుకు రాకపోవడం ట్రంప్‌నకు కోపం తెప్పించింది. 'అమెరికా లేకపోతే నాటో కేవలం ఒక పేపర్ టైగర్ మాత్రమే. అణ్వాయుధ శక్తిగా మారుతున్న ఇరాన్‌ను అడ్డుకునే పోరాటంలో పాల్గొనడానికి అప్పుడు సుముఖత చూపలేదు. కానీ, ఇప్పుడు అధిక ధర చెల్లించాల్సి వస్తుండడంతో చమురు ధరల గురించి ఫిర్యాదు చేస్తున్నారు. దీనికి కారణమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు అవసరమైన సైనిక చర్యకు మాత్రం ముందుకు రావడం లేదు. పిరికివాళ్లు. గుర్తు పెట్టుకుంటా!' అంటూ డొనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేశారు.

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమం డలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు



కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు.

# ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

(మొదటి పేజి (తరువాయి)

సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయిం పులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారం టీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్దం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబ టులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు.

## ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం



రుణవిముక్తులను చేశాం అన్నారు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం.ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది.ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం.దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది.ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు. రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు జరిగాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

## కుటుంబ ఆసతుల పంపకం జరగలేదు

విజయవాడ,మార్చి 20 కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్‌ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్‌ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు. తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు

## ఆరు గ్యారెంటీలపై నిలదీస్తూనే ఉంటాం




రూ.2500 మహాలక్ష్మి నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శిం చారు. బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీ లపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అసెంబ్లీలో జవాబు ఇవ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తుందని మధుసూదనచారి మండిపడ్డారు. ప్రతిపక్షాలు అడిగిన ఏ ఒక్కదానికీ జవాబివ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. మేం లేవనెత్తిన అంశలపై పలాయనం చిత్తగించడం కనిపిస్తోందని అన్నారు. ఎగవేతలు, ఎదురుదాడి, అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఇంత బాధ్యతారాహిత్యమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు.

# అశ్వారావుపేటలో ఐ ఐ ఎఫ్ ఎల్ రికవరీ ఏజెంట్ల 'లోన్' అరాచకం!

- రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు గాలికి,, అర్ధరాత్రి వేళ మహిళలపై వేధింపులు
- వడ్డీ వ్యాపారుల కంటే దారుణం.. ఫైనాన్స్ సంస్థ రికవరీ రాక్షసత్వం
- కండకావరంతో మహిళపై వేధింపులా?
- చావు అంచున బాధితులు,, పట్టించుకోని అధికార యంత్రాంగం
- అర్ధరాత్రి వేళ ఆక్రందనలు ఆడవాళ్లంటే లెక్క లేదా?
- వంద రూపాయల కోసం వందల తిట్లు ఇదేనా మీ కార్పొరేషన్ సంస్కృతి? బాధితుల ప్రాణాలతో చెలగాటం ఆత్మహత్యాయత్నాలే సమాధానమా?
- ఏజెన్సీ ప్రాంతంలో రికవరీ వేట అమాయకత్వమే వారికి పెట్టుబడా?
- రోడ్లపై వెంటాడే వేటగాళ్లు, పరువు తీయడమే రికవరీ మార్గమా?




నవతరం ప్రతినిధి, ఖమ్మం – భద్రాద్రి:
చట్టం తన చుట్టూ కాదు నోటీసు ఇవ్వకుండా ఇంటికి వచ్చే అధికారం ఏ ఏజెంటుకు లేదు. ఐ ఐ ఎఫ్ ఎల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజాగ్రహం తప్పదు.
అశ్వారావుపేట మండల కేంద్రం వేదికగా నడుస్తున్న (ఐఐఎఫ్ఎల్) సమస్త ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకుని రూ. 42 వేల నుండి లక్షన్నర వరకు లోన్లు ఇచ్చిన ఈ సంస్థ, వసూళ్ల పేరుతో సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. రికవరీ ఏజెంట్ల వేధింపులు భరించలేక మండల వ్యాప్తంగా పలువురు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.
నిబంధనలు బేఖాతరు.. నడిరోడ్డుపైనే నరకం! రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే రికవరీ ప్రక్రియ కొనసాగాలి. కానీ, అశ్వారావుపేట ఐ ఐ ఎఫ్ ఎల్ ఏజెంట్లకు ఈ చట్టాలు పట్టడం లేదు.
అసమయం:
అర్ధరాత్రి దాకా బాధితుల ఇళ్ల ముందు తిష్ట వేయడం.
బహిరంగ వేధింపులు: బాధితులు రోడ్డుపై కనిపించినా, బంధువుల ఇళ్లకు వెళ్లినా వెంటాడి వేధించడం.




మహిళలపై దౌర్జన్యం: ఇంట్లో పురుషులు లేని సమయం చూసి మహిళలను మానసిక క్షోభకు గురిచేయడం పరిపాటిగా మారింది.
ఊట్లపల్లిలో అమానుషం: జబ్బుతో ఉన్నా వదలని వైనం!
ఊట్లపల్లి పంచాయతీ పరిధిలోని ఓ ఏజెన్సీ గ్రామంలో ఐ ఐ ఎఫ్ ఎల్ ఏజెంట్ల కర్కశత్వం పరాకాష్టకు చేరింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఒక మహిళపై రాత్రి 8 గంటల సమయంలో ఏజెంట్లు విరుచుకుపడ్డారు. కేవలం ఈఎంఐలో వంద రూపాయలు తక్కువయ్యాయని, సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆమెను వేధిస్తూ అక్కడే తిష్ట వేశారు. భర్త లేని సమయంలో, అనారోగ్యంతో ఉన్నామన్న కనికరం కూడా లేకుండా ప్రవర్తించిన తీరుపై 'నవతరం' వద్ద సంచలన వీడియో ఆధారాలు ఉన్నాయి.
"మేము గిరిజనులం, మాకు చట్టాలు తెలియవు. వారు రాత్రిపూట వచ్చి భయపెడుతుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోతున్నాం." అంటూ ఓ బాధితురాలి ఆవేదన.

## అధికారులు స్పందించరా?

మండలంలో ఇంత అరాచకం జరుగుతున్నా బ్యాంకింగ్ ఓంబుడ్స్‌మన్ గానీ, స్థానిక పోలీసులు గానీ చొరవ తీసుకోకపోవడం గమనార్హం. అమాయక ప్రజల ప్రాణాలు పోకముందే ఉన్నతాధికారులు స్పందించి:
ఐ ఐ ఎఫ్ ఎల్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి.
గ్రామాల్లో రికవరీ నిబంధనలపై అవగాహన కల్పించాలి.
అక్రమంగా వేధించే ఏజెంట్లపై కేసులు నమోదు చేయాలి.
అప్పు తీసుకున్నది తీర్చడానికే.. కానీ ఆ పేరుతో ప్రాణాలు తీసే హక్కు ఏ కార్పొరేషన్ సంస్థకు లేదని 'నవతరం' హెచ్చరిస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బాధితుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తాం. బాధితులకు విన్నపం: ఏజెంట్ మీ దగ్గరకు వచ్చినప్పుడు తప్పనిసరిగా బ్యాంకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డు మరియు అథారిటీ లెటర్ చూపించాలి. మీ అప్పు గురించి మీ పొరుగు వారికి స్నేహితులకు లేదా బంధువులకు చెప్పి మిమ్మల్ని అవమానించకూడదు. కస్టమర్లను శారీరకంగా గాని మానసికంగా గాని వేధించకూడదు. అసభ్య పదజాలం వాడడం లేదా బెదిరించడం చట్టరీత్యా నేరం. రికవరీ ఏజెంట్లు మాట్లాడేటప్పుడు మర్యాదపూర్వకంగా ఉండాలి. సందేశాలు లేదా ఫోన్ కాల్స్ ద్వారా వేధించకూడదు. కస్టమర్ అనుమతి లేకుండా వారి ఇంటి లోపలికి బలవంతంగా ప్రవేశించకూడదు. ఒకవేళ ఏజెంట్లు పైన చెప్పిన నియమాలను ఉల్లంఘిస్తే మీరు ఈ క్రింది చర్యలు తీసుకోవచ్చు. ముందుగా సదరు బ్యాంకు లేదా ఫైనాన్స్ సంస్థ యొక్క నోడల్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయండి. బ్యాంకు నుండి 30 రోజుల్లో సరైన స్పందన రాకపోతే మీరు ఆర్బీఐ అంబుడ్స్మన్ ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ ఏజెంట్లు మిమ్మల్ని బెదిరించిన లేక భౌతిక దాడికి దిగిన వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి మీరు తీసుకున్న అప్పును తిరిగి చెల్లించడం మీ బాధ్యత. కానీ ఆ ప్రక్రియ గౌరవప్రదంగా మరియు చట్టబద్ధంగా జరగాలి ఏ ఏజెంట్ కు కూడా మిమ్మల్ని వేధించే హక్కు లేదు.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన నిందితుడు అరెస్ట్

హైదరాబాద్, నవతరం: చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఒక యువతి ఆత్మహత్య ఘటనకు సంబంధించి, ఆత్మహత్యకు ప్రేరేపించిన (ఆవెవ్ఎవత్ శీట ాబఅఏఅఎవ) కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు భారతీయ న్యాయ సంహిత (దీచీా) సెక్షన్ 108 కింద క్రైమ్ నంబర్ 135/2026 గా కేసు నమోదు చేయబడింది.



కేసు వివరాలు:
ఈ నెల 17వ తేదీన ఉదయం సుమారు 09:00 గంటలకు పద్మారావు నగర్‌లోని శ్రీనివాస్ నగర్ నివాసి శ్రీ జి. కోటేశ్వర రావు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె జి. జనిమ్మ (19) తమ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ప్రాథమిక ఆధారాల మేరకు కేసు నమోదు చేశారు.

## నిందితుడి వివరాలు:

ముషీరాబాద్, రామ్ నగర్ నివాసి పి. గోవిందు కుమారుడైన పి. జగదీష్ (22) ఈ కేసులో ప్రధాన నిందితుడు.
నేపథ్యం మరియు ప్రేరణ:
పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. నిందితుడు జగదీష్ మరియు మృతురాలు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరూ నిరంతరం మొబైల్ ఫోన్లు మరియు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంభాషించుకునేవారు. అయితే, గత కొంతకాలంగా జగదీష్ మృతురాలి ప్రవర్తనపై అనుమానం పెంచుకుని, ఆమె ఇతర వ్యక్తులతో మాట్లాడుతోందని తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో జగదీష్ ఆమెను మానసికంగా వేధించడమే కాకుండా, అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానించేవాడు. వారిద్దరి వ్యక్తిగత విషయాలను ఆమె కుటుంబ సభ్యులకు చెబుతానని బెదిరింపులకు పాల్పడేవాడు. నిందితుడు మార్చి 14న స్వయంగా ఆత్మహత్యాయత్నం చేసి, 16వ తేదీన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా మృతురాలిని వేధించడం కొనసాగించాడు.

## ఘటన జరిగిన తీరు:

మార్చి 17వ తేదీ ఉదయం 08:00 గంటల ప్రాంతంలో నిందితుడు మృతురాలి ఇంటికి వెళ్లి ఆమెతో తీవ్రంగా వాగ్వాదానికి దిగాడు. యువతి తీవ్ర మనస్తాపానికి గురైనప్పటికీ, అతను 08:10 గంటలకు అక్కడ నుండి వెళ్ళిపోయాడు. ఆత్మహత్యకు కొద్ది నిమిషాల ముందు, మృతురాలు ఫ్యాన్‌కు కట్టిన చున్నీ ఫోటోను నిందితుడి స్నేహితుడైన శ్యామ్‌కు పంపింది. శ్యామ్ వెంటనే ఆ విషయాన్ని నిందితుడికి, ఇతరులకు తెలియజేశాడు. కానీ, అంతలోనే ఉదయం 08:20 గంటల సమయంలో యువతి ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది.

## ఆధారాలు మరియు అరెస్ట్:

మృతురాలు, నిందితుడి మధ్య జరిగిన ఇన్‌స్టాగ్రామ్ చాటింగ్ వివరాలు వేధింపులకు బలమైన సాక్ష్యాలుగా లభించాయి. నిందితుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులోని డేటాను భద్రపరిచారు. ఈ రోజు (20.03.2026) ఉదయం 11:45 గంటలకు నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ వి. రామకృష్ణ మరియు వారి బృందం ఈ కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.

# ముస్లిం సోదరులకు 'ఈద్ కా తోఫా' పంపిణీ









హైదరాబాద్, నవతరం: ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్కేసర్ డివిజన్ నారాయణ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" రంజాన్ కానుకలను పంపిణీ చేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్, ఘట్కేసర్ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన కుటుంబాలకు రంజాన్ కానుకలను తోటకూర వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగల సారాంశం పరస్పర సహకారం, సామరస్యం, సోదరభావమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ద్వారా పేద మరియు అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలకు ప్రతీక అని, ఈ పవిత్ర సందర్భంగా ప్రతి కుటుంబం ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కిందికుంట పార్క్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావుకు సన్మానం**











హైదర్ నగర్, నవతరం: తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్‌లో... కిందికుంట పార్క్‌లో తెలుగు భాషా ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా కార్పొరేటర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పంచాంగ శ్రవణం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఘన సన్మానం: హైదర్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు కు ఈ కార్యక్రమంలో ఘన సన్మానం జరిగింది. డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని మరియు ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, స్థానిక నివాసితులు, నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అభివృద్ధి పనుల ప్రస్తావన: తన పదవీ కాలంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, పార్కుల అభివృద్ధి, పారిశుధ్య పనులపై నార్నే శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు గాను ఈ గౌరవం దక్కింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, తెలుగు భాషా అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

**దెబ్బతిన్న పలు రకాల పంటలు**

**భారీగా నష్టపోయామని ఆందోళన**

**రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు**



అమరావతి,మార్చి20(
:అకాల వర్షాలకు
పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెటట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.
ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.

## బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

● టీయూడబ్ల్యూజే
సంక్షేమ నిధి ఊసే లేదు
● ఇళ్ల స్థలాల ప్రస్తావనే లేదు
● వాల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదు

హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి చూపించారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ లో జర్నలిస్టుల ఊసే లేదు అని, గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్థాని చెప్పి ప్రస్తుత బడ్జెట్ లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి చూస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా తాము భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్ పై తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్,టి యు డబ్ల్యూ జె కోశాధికారి యోగానంద్ లు సైతం పెదవి విరిచారు.

## విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం కు సీనియర్ జర్నలిస్ట్ టి.రమేష్ ఎంపిక

**● ఈ నెల 23 న రవీంద్రభారతి లో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం**
**● విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్**



కుత్బుల్లాపూర్, నవతరం: గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ ని విపంచి ఫౌండేషన్ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. పత్రికా రంగంలో టి రమేష్ చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం) కు చెందిన రమేష్ భువనగిరి లోని డిగ్రీ చదువుకున్న సమయం నుండే జర్నలిజం పై ఆసక్తి తో పలు పత్రికలో స్థానిక సమస్యల స్పందిస్తూ సుమారు 30 సంవత్సరాలనుండి సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి తనవంతు సేవలు అందిస్తున్నాడని అన్నారు. చిన్న వయస్సులోనే సాహితీ మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ టి.రమేష్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్ లో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు. ఈ నెల23 సోమవారం రోజున రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖులు హాజరవుతారని సమన్వయకర్తలు తెలిపారు.

## టీ టైం ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, నవతరం: దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ గండిమైసమ్మ లో శుక్రవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైం ను ప్రారంభించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా టీ టైం వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, యువత యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీఆర్ఎస్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్,
మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, యువ నాయకులు శ్రీధర్, రాజు, స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పూలు పెట్టిన భట్టి బడ్జెట్

**అన్ని వర్గాలను విస్మరించిన కేటాయింపులు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చెవిలో పూలతో విమర్శలు**

హైదరాబాద్,మార్చి20 బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు. ఈ మేరకు గంగుల కమలాకర్, వివేకానందలో కలసి చెవిలో పూలతో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బ్జడెట్లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డితోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు.
ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని మండిపడ్డారు. వృద్ధ్యాప్య పించన్‌లు, వికలాంగ పించన్‌ల విషయంలో కూడా ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహించారు.

## బడ్జెట్ ప్రతులను చించేసిన బిఆర్ఎస్

**ఆరు గ్యారెంటీలపై సభలో నినాదాలు- బడ్జెట్ బహిష్కరిస్తూ వాకౌట్**

హైదరాబాద్,మార్చి20 :తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక
బ్జడెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్జడెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు. ముందుగా బ్జడెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు.

## నేడు రంజాన్ సెలవు

**నేటి పదో తరగతి పరీక్ష ఎప్రిల్ 2కు వాయిదా**



అమరావతి,మార్చి20
రంజాన్ సెలవును ఈ నెల 21వ తేదీ శనివారానికి మార్పు చేస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వు లు జారీచేసింది. మొదట మార్చి 20 న ప్రభుత్వం రంజాన్ సెలవుగా ప్రకటించింది. మతపెద్దల నిర్ణయం మేరకు 21వ తేదీ శనివారం రంజాన్ పర్వదినాన్ని నిర్వహిస్తుండటంతో ఆ రోజును సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. కాగా శనివారం జరగాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షను ఏప్రిల్ 2 న నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మంత్రి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశా కార్యకర్తలు**

నారాయణపేట, తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముట్టడించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కోరుతూ పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా గాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. గర్భిణిలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.

## పాల ఉత్పత్తి దారులు నమోదు తప్పనిసరి

విజయవాడ,మార్చి20 :పాల సహకార సంఘాలలో సభ్యులు కాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐలో నమోదు చేసుకోవలెనని పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు పాల విక్రయదారులకు సూచించారు. సహకార సంఘాల్లో సభ్యులుకాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు పొందిన పిమ్మట మాత్రమే తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని
తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో పాల కల్తీకి సంబందించిన ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com